తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
14 సెప్టెంబర్ 2025
పేజీలు : 10
Follow :



### ఫిరాయింపు ఎమ్మెల్యేలతో

# దమ్మ్ముంటే రాజీనామా చేయించాలి

**- సిఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్ - గద్వాల గర్జన సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ కేటీఆర్**



**మల్దకల్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి :** సిఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం గద్వా ల సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విరు చుకు పడ్డారు. గద్వాల గర్జన పేరుతో నిర్వహి ంచిన బహిరంగ సమావేశానికి భారీగా తరలి వచ్చిన జనసమూహం ముందు మాట్లా డుతూ, రేవంత్ రెడ్డికి దమ్ముంటే కాంగ్రెస్ లోకి మారిన పదిమంది ఎమ్మెల్యేలతో రాజీనా మాలు చేయించి ఉప ఎన్నికలకు సిద్ధం కావా లని సవాల్ విసిరారు. ప్రజల ఆకాంక్షలను, అభిప్రాయాలను తుంగలో తొక్కి వ్యక్తిగత అవసరాల కోసం పార్టీలను మార్చిన ఎమ్మెల్యే లకు ప్రజల కోర్టులో తగిన తీర్పు తప్పద న్నారు. గద్వాల అభివృద్ధి కేసీఆర్ పాలనలోనే సాధ్యం అనిశనివారంజరిగిన బహిరంగ సభ సందర్భంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.

**గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్**

బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎవరి అభివృద్ధి కోసం బండ్ల *మిగతా 8లో..*



**గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైనం దుకు బాధ్యత వహిస్తూ ..**

# టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలి

**బిఆర్ఎస్‌వి ఆందోళన**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో కలిసి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ అతినారపు విష్ణు సాగర్, బీఆర్ఎస్వీ నాయకులు, నిరుద్యోగులు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వ నిరుద్యోగ యువతకు శాపంగా మారిందని, హైకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షకు *మిగతా 3లో..*



## కూతుర్ని చంపిన కేసులో ఇద్దరు అరెస్టు

**తూప్రాన్ డి.ఎస్.పి నరేందర్ గౌడ్**




**తూప్రాన్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**
అక్రమ సంబంధానికి అడ్డు వస్తుందన్న అక్కసుతో కన్న కూతురుని ప్రియుడి తో కలిసి మూడు నెలల క్రితం హత్య చేసి పరారీ లో తిరుగుతున్న ఇద్దరు నిందితుల అరెస్ట్ చేసినట్లు తుఫాన్ డి.ఎస్.పి నరేంద్ర గౌడ్ తెలిపారు. డి.ఎస్.పి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరించారు. మెదక్ జిల్లా శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన బంటు రాజు కూతురు మమత మన వరాలు మను శ్రీ గత 3 నెలలుగా కనిపిం చడం లేదని తండ్రి బంటు రాజు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు దర్యాప్తులో సాంకేతిక ఆధారంగా మమతా ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులో *మిగతా 7లో..*

## హైదారాబాద్‌లో చేర్యాల వాసి దారుణ హత్య



**చేర్యాల సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :**
చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామా నికి చెందిన మొగుళ్ల శ్రీకాంత్ రెడ్డి (42) హైదా రాబాద్ లోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో అతని అనుచరులు దారు ణంగా కత్తులతో పొడిచి చంపారు. గ్రామ స్థులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాంత్ రెడ్డి హైదారాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యా పారం చేస్తుంటారు. వ్యాపారానికి సంబంధి ంచిన లావాదేవీల వివాదాలతో వారి అనుచ రులతో వచ్చిన గొడవల కారణంగా ఈ హత్య జరిగి ందని, హత్య చేసిన వ్యక్తిని స్థాని కులు పట్టు కొని పోలీసులకు అప్పగించారు. శ్రీకాంత్ రెడ్డి హత్యతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను ఆదుకుంటాం సీఎం

**ఫలించిన మంత్రి వాకిటి శ్రీహరి కృషి**



**నారాయణపేట జిల్లా బ్యూరో, మక్తల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**
మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ నియోజకవర్గంలో భూములు కోల్పోతున్నటువంటి రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ నేడు హైదరాబాద్ సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని డాక్టర్ వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన సీఎం మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకంలో మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల్లో భూములు కోల్పోతున్న టువంటి రైతులు సంతోష పడేలా సరైన నష్టపరిహారం ఇప్పిస్తామని సీఎం అన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మమ్మల్ని, మా ప్రాంతాన్ని, మా ప్రాంత రైతులను దృష్టిలో పెట్టుకొని ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం ఇస్తానని తెలియజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నా తరఫున, మక్తల్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. అప్పుడైనా, ఇప్పుడైనా, పేదోడి గురించి గానీ రైతుల గురించి గానీ ఆలోచించేది ఈ భారత దేశంలో ఏ పార్టీ అయినా ఉందంటే అది ఒక్క కాం గ్రెస్ పార్టీ అని మంత్రి అన్నారు.



## రైతులకు మద్దతుగా బిజేపి రాస్తారోకో

**ఉర్కొండ సెప్టెంబర్ 13, ( జనం సాక్షి )**

ఊరుకొండ మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మండల బిజెపి ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని రైతులు ట్రాన్సఫార్మర్ కోసం డీడీలు తీసి కొన్ని నెలలు గడుస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతుల మద్దతుతో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడం జరిగిందని , మండలంలోని రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ఇకనైనా ప్రభుత్వం మేలుకొని అందరికీ ట్రాన్స్ఫార్మర్లు వెంబడే అందించాలని లేనియెడల ఏడి ఆఫీసుని ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు యూరియాని సప్లై చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజేందర్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, శివ, శ్రీను, సుందర్ రెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మణ్ గౌడ్ ,పార్టీ కార్యకర్తలు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

## అభయుడి సన్నిధిలో కల్వకుర్తి జడ్జి శ్రీదేవి



**ఉర్కొండ సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :**

మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయానికి కల్వకుర్తి జడ్జి శ్రీదేవి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ పాలకమండలి కమిటీ చైర్మన్ నారెడ్డి సత్యనారాయణ రెడ్డి పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆంజనేయులు, దారా బంగారయ్య, మల్లేష్, రమేష్, ఎక్స్ అఫీషియో నెంబర్ మహేష్ శర్మ, అర్చకులు శ్రీనివాస శర్మ, దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయండి

**- వనపర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజి మోహనా చారి**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 13 జనం సాక్షి**



తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకారుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, వారిని ఆర్థికంగా ఆదుకోవాలని, వనపర్తి స్వర్ణకారుల పట్టణ అధ్యక్షులు గన్నోజు మోహనా చారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని, స్వర్ణకారుల చేతుల్లో పనిలేకుండా పోయిందన్నారు. ఇదిలా ఉంటే కార్పొరేట్ కంపెనీల పోటీకి స్థానిక స్వర్ణకారులకు, పని లేకుండా, జీవనం కష్టతర అయిందన్నారు.ఇతర రాష్ట్రాల నుండి అభరణాల తయారీ,అమ్మకాల వల్ల స్థానిక స్వర్ణకారులకు పని లేకుండా పోయి, చాలా మంది కూలి పనులకు వెళ్తున్నారని కొందరు స్వర్ణకారులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. స్వర్ణకారుల జీవనోపాధి కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వనపర్తి పట్టణంలో వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి కల్పించాలని కోరారు.

## పల్లవి స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13(జనంసాక్షి):**







నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పల్లవి మోడల్ స్కూల్లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థుల తాతయ్యలు, అమ్మమ్మలు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి తల్లిదండ్రులతో పాటు తాతయ్యలు, అమ్మమ్మలు కూడా సమానంగా తోడ్పడతారని, వారిచే పిల్లలు మోరల్ వాల్యూస్, ఎథిక్స్, ఆచార వ్యవహారాలు, దేశభక్తి ఎక్కువగా నేర్చుకుంటారని తెలిపారు. ఈ తరహా వేడుకలు విద్యార్థుల్లో పెద్దల పట్ల గౌరవభావన పెంచడంతో పాటు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని అన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ కోసం ప్రత్యేకంగా ఆటలు, పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పిల్లలతో పాటుగా నానమ్మలు అమమ్మలు తాతయ్యలు పాల్గొనడం ద్వారా కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయడంతో పాటు గ్రాండ్ పేరెంట్స్‌ను విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, గీతాలు అలరించాయి.ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రాండ్ పేరెంట్స్ కలిసి పాల్గొనడం ద్వారా కార్యక్రమం విశేషంగా నిలిచింది.

## విద్యార్థులు శ్రద్ధ పెట్టి వినాలి

**- వసతి గృహం హెచ్‌డబ్ల్యుఓ బి శ్రీనివాస్**

**- వసతి గృహంలో పేరెంట్స్ మీటింగ్**



**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :**

విద్యార్థులారా కష్టపడి కాదు ఇష్టపడి చదవండి అని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం హెచ్‌డబ్ల్యుఓ బి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో శనివారం నాడు విద్యార్థుల తల్లి దండ్రులతో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రుల్లారా..! మీ పిల్లలు చదువుకోవడానికి బం గారు భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈవసతి గృహంలో అనేక సదు పాయాలు కల్పిస్తుంది కనుక మీ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివేలా అందరం ప్రోత్సహిద్దామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివితే. వారి జీవితంలో అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్‌పై కాంగ్రెస్ నాయకులు అసత్యపు ఆరోపణలు సరికాదు

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అల్లుడు కృష్ణ**

**కల్వకుర్తి సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**



గత రెండు రోజుల క్రితం అమనగల్లు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఉప్పల వెంకటేష్ పై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదు అని కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు అల్లుడు కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా అల్లుడు కృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గురించి ఉప్పల వెంకటేష్ ఎలాంటి సందర్భాలలో కానీ సమావేశంలో కానీ మాట్లాడలేదని త్రిబుల్ ఆర్ రోడ్డుకు వ్యతిరేకంగా రైతులతో ఎలాంటి సమావేశాలు కానీ నిర్వహించలేదు అని అన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలతో ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వ లేక అబద్ధపు నిందలు వేసి కుట్రలు అసత్యపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసు కొని మాట్లాడాలని ఇలాంటి ఆరోపణలు ఇం కోసారి చేస్తే పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**



విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశిం చారు. శనివారం వనపర్తి మండలం, పెద్దగూడెంలోని మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకు న్నారు. అలాగే వంట గది, నిల్వ గది పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలిం చారు. వంట గదిని, నిల్వ గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉం చుకోవాలని ఆదేశించారు. వంట చేసేవారు వంటకు ముందు చేతులను శుభ్రంగా కడుక్కొని వంటలు ప్రారం భించా లన్నారు. వంట సిబ్బందికి వైదల్ పరీక్షలు చేయించారా లేదా అని విచారించారు. కూరగాయలు, వం ట నూనె నాణ్యత, బియ్యం సన్న రకమా కాదా అని స్వయంగా పరిశీలించారు. తాగు నీటి సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. డి.సి.ఓ శ్రీవేణి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపా ల్ ప్రశాంతి, ఫుడ్ సూపర్వైజర్ స్టెల్లా తదితరులు ఉన్నారు.

### గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైనందుకు బాధ్యత వహిస్తూ ..

# టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలి





తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. జీవో నెం 29 రద్దు చేయాలని, జీవో నెం 55 ఇంప్లిమెం టేషన్ చేయాలని,హైకోర్టు చెప్పినట్టు గా అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అనేక సెంటర్లో అక్రమాలకు జరిగినట్టు నిరుద్యోగులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ టీజీపీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ అతినారపు విష్ణు సాగర్, నాయకులు జానకిరామ్,పాలమూరి శివ, రమణ, వంశీగౌడ్, మానపాడు రవిందర్,అఖిల్ గౌడ్, ప్రశాంత్, సైఫుద్దీన్, బెక్కరి శివ, దుద్దు బాలు, ప్రశాంత్, సంతు దూకుడు, గుంటి బాలు, మిద్దెల ప్రకాష్, శివ,భీమయ్య, పాలెం రవీందర్ రెడ్డి,ఎండి గఫుర్,బిఆర్ఎస్ కార్యకర్తలు,యువజన నాయకులు గుంపల్లి పర్వతాలు,శాంతయ్య, లోకేష్, శ్యామ్, శ్రీను, తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

# విజయం సాధించడానికి విద్యనే కీలకం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** ఎవరైనా తమ జీవితంలో విజయం సాధించడానికి విద్యనే కీలకం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ - తెలంగాణ రికగ్నిషన్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ట్రెస్మా ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ నగరంలోని ఎఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆచార్య దేవోభవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రైవేటు విద్యాసంస్థల ఉత్తమ కరస్పాండెంట్లకు ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి, ఘనంగా సన్మానించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65% విద్యార్థులు చదువుకోవడానికి అవకాశం కల్పిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, మీ సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కారిస్తామని చెప్పారు. మహబూబ్ నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు ఉందన్నారు. అందుకే అన్నింట్లో వెనుకబడి లేబర్ జిల్లాగా, వలసల జిల్లాగా పేరుగాంచిన ఈ జిల్లాలో అనతికాలంలోనే పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలను, ప్రతిష్టాత్మకమైన ఐఐఐటి కళాశాలను, ఒక ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలను తీసుకుని వచ్చామని చెప్పారు. రానున్న పది సంవత్సరాల్లో సుమారు 10 వేల మంది విద్యార్థుల వరకు ఇంజనీరింగ్ పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించాలంటే కొత్తగా ఉపాధి అవకాశాలు కల్పించే కంపెనీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన రాష్ట్రంలో కొత్తగా ఎలాంటి కంపెనీలు ఏర్పాటు చేయడానికి వచ్చినా , ముందుగా మహబూబ్ నగర్ జిల్లా చుట్టుపక్కల ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని తెలిపారు.

ఆరోగ్య భీమా మీ అందరికీ ఎంతో అవసరం ఉంద న్నారు. ఆపదలో మిమ్మల్ని ఆదకోనేందు ఉద్దేశించి, ఆరోగ్య సమస్యలకు పరిష్కారించేందుకు ప్రైవేటు స్కూల్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసు కోవాలని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రతి నెలా 250 రూపాయలను చెల్లించాలని, అంతే మొత్తంలో ఆయా పాఠశాల యాజమాన్యం కూడా చెల్లించా లని సూచించారు. ఆపత్కాలంలో ఈ వెల్ఫేర్ ఫండ్ మిమ్మల్ని రక్షిస్తుందన్నారు. ఈ మొత్తం కూడా రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మన మహబూబ్ నగర్ జిల్లా ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయులు, మరియు వారి మేనేజ్మెంట్ కలిసి సుమారు 13 కోట్లు రూపాయలు వెల్ఫేర్ ఫండ్ తయారు అవుతుంది అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ ట్రస్మా వెల్ఫేర్ ఫండ్ కు 10 లక్షల రూపాయలను అందజేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం రాష్ట్రం మొత్తం విస్తరిం చేందుకు ట్రస్మా ప్రయత్నం చేయాలన్నారు. తెలంగాణ హక్కుల కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెపారు. మహబూబ్ నగర్ లోకి కార్పొరేట్ విద్యా సంస్థల ప్రవేశం లేదన్నారు. మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు విద్యా మహెూత్సవం ఏర్పాటు చేసుకుందామని ఆయన సూచించారు. మన ముఖ్యమంత్రి మనకు ఒక లక్ష్యం కేటాయించారని ఆ లక్ష్యం మన మహబూబ్ నగర్ జిల్లా లో చదువుతున్న ప్రతి పాఠశాల నుంచి కనీసం ఇద్దరు లేదా ముగ్గురు మన మహబూబ్ నగర్ పిల్లలే ఐఐఐటి మహబూబ్ నగర్ కళాశాలలో సీటు సంపాదించే విధంగా మనం లక్ష్యం చేరుకోవాలని సమిష్టి బాధ్యత తీసుకొని విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టి పీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్దన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మధుసూదన్, గౌరవ అధ్యక్షులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు జి.వంశీ మోహన్, కిరణ్మె , రిషి విద్యాసంస్థల డైరెక్టర్ చంద్రకళా వెంకటయ్య, లుంబిని లక్ష్మణ్ గౌడ్, విజేత డైరెక్టర్ వెంకట్ రెడ్డి, అక్షర విజయ్ కుమార్, ప్రైవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు , జలజం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ నూతన కార్యదర్శిగా ఇంచార్జీ భారతి

**మక్తల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మక్తల్ మార్కెట్ నూతన కార్యదర్శి ఇంచార్జిగా భారతి పదవి బాధ్యతలు స్వీకరి ంచారు. ఈ శుభసందర్భంగా మక్తల్ మార్కెట్ కమిటీ తరఫున, కార్యాలయ సిబ్బంది తరఫున సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కార్యదర్శి భారతి మాట్లాడుతూ మక్తల్ మార్కెట్‌ను అభివృద్ధి పథంలో తేవడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాధా లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కమిటీ డైరెక్టర్లు శ్రీనివాసులు, రంజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, టీ నాగరాజు, శాలంబిని ఉమార్, మొహమ్మద్ ఫయాజ్, ఆంజనేయులు, బాలప్ప, మహేష్, అందాల జనార్దన్ గుప్తా, కార్యాలయ సిబ్బంది సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారిని సన్మానించిన పేట నాయకులు



**నారాయణపేట జిల్లా బ్యూరో:(జనం సాక్షి) :** బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్‌ను బి జెపి రాష్ట్ర కార్యాలయంలో కలిసి నారాయణపేట జిల్లా బిజెపి నాయకులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ఉపాధ్య క్షుడిగా ఎన్నికైన సందర్భంగా బండారి శాంతి కుమార్ కు అభినందనలుతెలిపారు.ఈ కార్యక్ర మంలో నారాయణ పేట జిల్లాకు చెందిన రాష్ట్ర బిజెపి సీనియర్ నేత,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. రతంగ పాండు రెడ్డి, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పి శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షు డు సత్య యాదవ్ ,సీనియర్ నాయకుడు రఘువీర్ యాదవ్, జిల్లా నాయకులు రఘురామ య్య గౌడ్ మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

### - బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ మహిళా విభాగం

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని విపంచి పాఠశాలలో మహిళా విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, విద్యా సంస్థలు ప్రారంభమయి దాదాపు మూడు నెలలు గడిచినా నేటికీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నవి. దాదాపు ఆరు నెలల నుంచి వసతి గృహాలకు భోజన రుసుములు, రెండు సంవత్సరాలుగా అద్దె భవనాల కిరాయి, మూడు సంవత్సరాలుగా ఉపకార వేతనాలు పెండింగ్ లో ఉన్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉందని విమర్శించారు. జిల్లా అధ్యక్షులు సాయిబాబు మాట్లా డుతూ, ప్రభుత్వం విద్యకు, మహాలక్ష్మి పథకానికంటే తక్కువ బడ్జెట్ కేటాయించి విద్యాను అపహాస్యం చేసిందని, ఉద్యార్థులను చిన్న చూపు చూస్తుందని మండిపడ్డారు. వసతి గృహాలలో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఆరు నెలలుగా జీతాలు లేవని, తక్కువ రుసుములకు పనిచేస్తున్న వారికి వేతనాలు లేక, ఇల్లు గడవక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వక్తం చేశారు. నూతన పట్టణ మహిళా సమన్వయ కర్తగా అరుణను ఎన్నుకున్నారు. కలాషాలల నాయకురాలు సుమిత్ర, పల్లవి, ప్రమీల, ఐశ్వర్య, పల్లవి, రిషిత, కవిత, అంజలి పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్పీ యోగేష్ గౌతం**



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 (జనం సాక్షి):** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం అన్నారు. విలాసవంతమైన వస్తువులి స్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మా యమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజల నుండి మొదటగా సభ్య త్వాలను స్వీకరించి, వారితో మరికొంత మందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారని, ఇలాంటి నూతన స్కీంల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసర ముందనీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ, అత్యాశ వారి ఆయుధాలుకాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు ఫేస్ బుక్, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూ బ్, ఈమెయిల్, ఫోన్ కాల్‌ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండని సూచించారు. ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్య కుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కి గానీ, www. cyber crime. gov.in ద్వారా కానీ, పోలీస్ స్టేషన్‌లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని తెలిపారు.

## జలదిగ్బంధం.. పునరావృతం

**- ఉధృతి పరిశీలించిన యంత్రాంగం - జిల్లా అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ**





**పాపన్నపేట, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా ఏడు పాయలలో జలదిగ్బంధం పునరావృతమైంది. గత 28 రోజులు వనదుర్గమ్మను గంగమ్మ తల్లి వీడలేదు. రెండు రోజుల స్వల్ప వ్యవధి లో గత పరిస్థితి నెలకొంది. శనివారం వనదుర్గమ్మ ప్రధాన ఆలయం ముందు వరద నీటి ప్రవాహం పునః ప్రారంభమైంది. ఆ ప్రాంతాన్ని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్, అదనపు ఎస్పీ మహేందర్ వేరు వేరుగా పరిశీలించారు. తాజా పరిస్థితిని ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తగు సూచనలు చేశారు. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకున్నారు. ఈసందర్భంగా సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి,శ్యామ్, అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ,రాజశేఖర్ శర్మ తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులు సమ్మె హెచ్చరిక

**నాగలిగిద్ద సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** నాగలిగిద్ద మండలంలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు పెంచడంలో అధికారుల నిర్లక్ష్యం చేస్తున్నారని శనివారం ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వేతనాలు పెంచే పరిస్థితి లేదని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే సమ్మెకు సిద్ధమని హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు అశోక్, మిషన్ భగీరథ కార్మికులు నగేశ్వర, కాశీనాథ్,శరణప్ప, మల్లికార్జున,మోహన్, జలీల్ సబ్ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కర్నల్ బిక్షపతి**



**చేర్యాల సెప్టెంబర్ 13(జనంసాక్షి) :** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కర్నల్ బిక్షపతి పేర్కొన్నారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపుమేరకు జనగామ జిల్లా బిజెపి అధ్యక్షులు సౌడ రమేష్ ఆదేశాలతో చేర్యాల మండల కేంద్రంలో బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్, పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతిరెడ్డి అధ్యక్షతన స్థానిక వీరభద్ర గార్డెన్‌లో ఆదివారం మండల కార్యా శాల ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహించాలని, ఆరోజు రక్త దాన శిబిరాలు, స్వచ్ఛభారత్ మొక్కలు నాటే కార్య క్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు మన్నె సత్య వర్ధన్, పూర్మ సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఫంగసిద్ధి లింగం, కాలకుంట్ల మనీష్, కొట్టే చంద్రమౌళి, వడ్లకొండ వెంకటేశం, మడికొండ శ్రీనివాసరావు, అప్పాల బాబు మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, మండల కార్యదర్శి పోలోజు రవి చారి,పట్టణ కార్యదర్శి వెలుగల వినయ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు యాసరేణి లక్ష్మీపతి, బూత్ అధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కాసుల మల్లేశం, చిన్నమల్ల రాజు, కేతోజి సాయికుమార్ చారి, ముస్త్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 29న సద్దుల బతుకమ్మ, 2న దసరా పండుగ

**పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయం**



**పటాన్చెరు సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** పటాన్చెరు డివిజన్ పరిధిలో సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29, సోమవారం రోజున, దసరా పండుగను అక్టోబర్ 2, గురువారం రోజున నిర్వహిం చుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. శనివారం ఉదయం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో పండుగ తేదీలపై స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా.. స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 29వ తేదీ, సోమవారం సాయంత్రం పట్టణంలోని సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. దసరా పండుగను అక్టోబర్ 2వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహన నిర్వహించి, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శమీ చెట్టుకు పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆనందోత్సాహాలతో పండుగలు నిర్వహించుకోవాలని కోరారు. ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌బాయ్ కాడి విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీలు జైపాల్, మాణిక్యం, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానదేవ్, నరసింహ చారి, నర్రా బిక్షపతి, ప్రకాష్ రావు, పట్టణ పుర ప్రముఖులు, పురోహితులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ సాహిత్య పురస్కారానికి దేవులపల్లి రమేశ్ ఎంపిక

**నంగునూరు, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో తెలుగు అతిధి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్ శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ స్థాయిలో అందించే సాహితీ కిరీటి పు రష్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు పురస్కారానికి రమేశ్ ను ఎంపిక చేసినట్లు శ్రీ శ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్, కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 ఆదివారం హైదరాబాద్ బిర్లా ఆడిటో రియంలో జరిగే సాహితీ పట్టాభిషేక మహోత్స వంలో పురస్కారం ప్రదానం చేయునట్లు దేవులపల్లి రమేశ్ తెలుగు సాహిత్యానికి కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28 ఆదివారం హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగే సాహితీ పట్టాభిషేక మహోత్సవంలో పురస్కారం ప్రదానం చేయునున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద సాహిత్య సంస్థ, ఐఎస్ఓ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ తన సాహిత్య సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో తనను సాహితీ కిరీటీ పురస్కారానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని కవి, రచయిత దేవులపల్లి రమేశ్ తెలిపారు. రచయిత రమేశ్‌ను పలువురు సాహితీ వేత్తలు అభినందించారు.



# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం

**- విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులే - టిటియు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు మోహన్**



**సంగారెడ్డి, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**
దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందన్న టిటియు స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు ఎం. మోహన్, జిల్లా అధ్యక్షులు ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి స్థానిక పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిటియు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మానానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం. మోహన్ హాజరై మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మాణం అవుతుందని, విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని ఆయన అన్నారు. విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులే భావి తరాలకు మంచి ఉత్తమ పౌరులను అందించేవారు ఉపాధ్యాయుడు మాత్రమే అని అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి నాలుగోడల మధ్యలో ఉంటుందని తరగతి గదిలో బోధించే ఉపాధ్యాయుడు ఈ దేశానికి వెన్నుముక లాంటి వాడని కొనియాడారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు భవిష్యత్ తరాలకు మంచి పునాదిగా ఉండాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లాలోని వివిధ రంగాల్లో ప్రావీణ్యం పొందిన 40 మంది ఉపాధ్యాయులను ఎన్నుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు సంగారెడ్డి మండల విద్యాశాఖ అధికారి విద్యాసాగర్, టిటియు జిల్లా ముఖ్య సలహాదారు లక్ష్మారెడ్డి, జిల్లా సహాధ్యక్షులు శంకర్ బట్టు, నరసింహారాజు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సౌజన్య, జిల్లా కార్యదర్శి రాములు, ఉపాధ్యాయులు తుల్జారాం, అరుణ్ రావు,పద్మ మంగ, నీలావతి,రజిని,సుభాష్, జయకృష్ణ, నిరంజన్, సాయి, బాలకృష్ణ, కృష్ణమూర్తి, రఘుపతి, రూప్సింగ్, అపర్ణ, అనిల్ పాల్గొన్నారు.




# దాడి చేసిన వ్యక్తులపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**మిడ్జిల్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**
మండలంలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి 167 పై రెడ్డి కమాన్ దగ్గర ప్రమాదం జరిగిన స్థలంలో ముగ్గురు వ్యక్తులపై దాడి చేసి తీవ్రంగా సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం వాడియాల గ్రామానికి చెందిన తూరుపు మల్లేష్(22) అతని మిత్రులు వడ్డే శివకుమార్, మేకల శివకుమార్ అను ముగ్గురు వ్యక్తులు పోలేపల్లి సేజ్ కంపెనీలో పని చేస్తారు.



రోజువారి పనిలో భాగంగా శుక్రవారం రాత్రి 8 గంటలకు పోలేపల్లి కి వెళుతుండగా రెడ్డిగూడెం కమాన్ దగ్గర వారికి ప్రమాదం జరిగింది. ప్రమాదానికి కారణమైన వారితో మాట్లాడుతుండగా అకస్మాత్తుగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అక్కడికి వచ్చి వారి ముగ్గురి కళ్ళల్లో కారం చల్లి కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి పరారయ్యారు. ఇట్టి విషయంపై తూర్పు మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు.

# కంజర్ల చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా అనాధ పిల్లలకు సహాయం



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**
మండలంలోని చిన్న శంకరంపేట గ్రామానికి చెందిన కంజర్ల చంద్రశేఖర్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు ఒక్కరికి 5000 రూపాయలు చొప్పున అకౌంట్లో ఫిక్షుడ్ డిపాజిట్ చేస్తానని కంచర్ల చంద్రశేఖర్ చెప్పడం జరిగింది. శంకరంపేట గ్రామంలో ఎవరైనా తల్లిదండ్రులు లేని పిల్లలు ఉన్నవారు మాకు వారి పేర్లు ఇచ్చి 5000 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసుకోగలరని చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నిద్రపోయిన స్వామి, ఉడుత శ్రీమన్, కుమ్మరి లింగం, ఎండి సాజిద్, కళ్యాణ్ రాజు, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలో సైడ్ డ్రైనేజీ నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యం

**- ప్రమాదకరంగా 11కేవీ విద్యుత్ స్తంభం భయాందోళనలో కాలనీవాసులు - మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ**





**చేర్యాల సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో గత రెండు సంవత్సరాల నుంచి జరుగుతున్న జాతీయ రహదారి రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైనేజీ పనుల నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పట్టణంలో జాతీయ రహదారి నిర్మాణం కోసం ఎన్నో సర్వేలు నిర్వహించి రోడ్డు వెడల్పు విస్తరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దానిలో భాగంగా రోడ్డు కిరువైపులా సైడ్ డ్రైనేజీ పనులు చేస్తూ ఉండగా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలలో నిర్మాణ పనులు చేయకుండా నిలిపివేయడం జరిగింది. 6వ వార్డు పరిధిలోని మెయిన్ రోడ్డు నుంచి భవాని నగర్ కాలనీ వెళ్లే ప్రధాన దారిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టకుండా వదిలివేసిన స్థలంలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం ఉన్నది. ఈ విద్యుత్ స్తంభం మురికి కాలువలో ఉండటం చేత స్తంభం చుట్టూ ఉన్న మట్టి కొట్టుకొని పోతున్నది. కాలనీకి వెళ్లడానికి ప్రధాన మార్గం ఇదే ఉండడం చేత నిత్యం కార్లు బైకులు వెల్లుతున్న క్రమంలో ఎన్నో ప్రమాదాలకు గురి కావడం జరిగిందని తెలిపారు. ఇది పూర్తిగా అధి కారుల వైఫల్యంగానే భావించాల్సి ఉంటుంది. చేర్యాల పట్టణంలో దాదాపు 90 శాతం పైచీలకు డ్రైనేజీ పనులు పూర్తి అయినప్పటికీ దళితులు బహు జనులు ఎక్కువగా నివసిస్తున్న భవాని నగర్ కాలనీ ప్రధాన మార్గంలో డ్రైనేజీ కట్టకుండా వదిలివేసినారు. మురికి కాలువలో 11కెవి విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలిపోతుందోనని అక్కడ నివసిస్తున్న, దారిన వెళ్లే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా మధ్యలో వదిలేసిన డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని, లేకపోతే కాలనీవాసులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు.

# భర్త అదృశ్యంపై భార్య ఫిర్యాదు

**మిడ్జిల్ సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**
బంధువుల ఇంటికి వచ్చి భర్త తప్పి పోయిన సంఘటనపై మిడ్జిల్ పోలీస్ స్టేషన్ లో భార్య ఫిర్యాదు చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. ఎస్సై శివనాగేశ్వర్ నాయుడు తెలిపిన విరాల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన పట్టపర్ల శివ గౌడు(35)భార్య అనుష (25) వీరిద్దరూ భార్యాభర్తలు 05/09/2025 నాడు మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండలం వాడియాల గ్రామంలోని చుట్టాలు అయినా వరలక్ష్మి ఇంటికి కారులో వచ్చారు. కొన్ని రోజులు బంధువుల ఇంటి దగ్గర ఉన్నారు. 12-09-2025 నాడు భర్త శివగౌడు కార్ సర్వీసింగ్ చేయించుకొని వస్తానని చెప్పి కల్వకుర్తికి వెళ్లాడు. భర్త తిరిగి రాకపో వడంతో భార్య అనుష మధ్యాహ్నం 3 గంటలకు భర్త శివగౌడ్కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీంతో కంగారు పడిన భార్య చుట్టు పక్కల వారిని బంధువులను తెలుసుకోగా ఎక్కడ లేదని సమాచారం తెలుసుకొని తన భర్త తప్పిపోయాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివనాగేశ్వర నాయుడు తెలిపారు.



# న్యాల్ కల్ పంచాయతీ కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి

**న్యాల్ కల్, సెప్టెంబర్ 13, (జనం సాక్షి) :**
మండల కేంద్రమైన న్యాల్ కల్ నూతన గ్రామ పంచాయతీ కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి నియమితులయ్యారు. జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి (డీపీఓ) సాయిబాబా శనివారం శ్రీకాంత్ రెడ్డిని నియమిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. సదాశివపేట మండలం, నాగ్సాన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ.. బదిలీపై న్యాల్ కల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా నియమితులయ్యారు. గత సంవత్సరానికి పైగా హద్దునూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనరాజ్.. న్యాల్ కల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కొనసాగించారు.



## కేటీఆర్‌ను కలిసిన ధ్యాప విజితా రెడ్డి

**వెల్దండ, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** హైదరాబాదులో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ తెలంగాణ ఉద్యమకారులు మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు, మరియు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధికి కవులు,రచయితలు పాటుపడాలి

**- తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు జనార్ధన్**



**వీపనగండ్ల, సెప్టెంబర్ 14 (జనం సాక్షి) :** సమాజాభివృద్ధికి, నీతివంతమైన వ్యవస్థకు రచయితలు, కవులు,కళాకారులు పాటుపడాలని తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లాభపురం జనార్ధన్ అన్నారు శనివారం కవులు,రచయితలు రచించిన 2025 డైరక్టర్ ఉమ్మడి జిల్లా పుస్తకావిష్కరణ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పై కవి సమ్మేళనము నిర్వహించారు. ఈ సమ్మేళనానికి తెలంగాణ సాహితి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా2025 డైరక్టర్ ఉమ్మడి జిల్లా కవులు, రచయితల సంపుటి పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో పలువురు వక్తలు మాట్లాడారు. తెలంగాణ కళావేదిక జిల్లా అధ్యక్షుడు పి.శంకర్ గౌడ్, ప్రముఖ కవులు జనజ్వాల,డా.వీరయ్య,వహీద్ ఖాన్,ఖాజా మైనోద్దీన్,వాగేయకారుడు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ సమాజ హితం కోసం ప్రజల పక్షాన ఉంటూ తమ రచనలు,పాటలు వినిపించాలని అభిప్రాయపడ్డారు. కనుమరుగవుతున్న కళాకారుల, రచయితలను వెలికి తీసి పుస్తక రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు.వీరతెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది రైతులు, శ్రామికులు తమ ప్రాణాలు అర్పించారని, ఈ సందర్భంగా కవితలతో రైతులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 30 మంది కవులకు కళాకారులకు శాలువులతో ఘ నంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రము జిల్లా కన్వీనర్ అయోధ్య రాముడు, టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిప్రసాద్ గౌడ్,కవులు కంటే నిరంజన్ కొప్పుల యాదయ్య, ప్రమోద్,బి.నరేందర్, గంధం నాగరాజు ,బైరోజ్ చంద్రశేఖర్,డా. శ్యాంసుందర్ బి. సుధాకర్ ఆచారి,మీసాలరాము,కిరణ్ కుమార్, సురేష్ పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి : సిపిఐ

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 13 జనంసాక్షి**



వనపర్తి జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలనిసిపిఐ నేతలు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ తదితరులు వనపర్తి ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాటి పోరాటానికి సిపిఐ అగ్ర నేతలు రావి నారాయణరెడ్డి, మగ్దుం మైనుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి తదితరులు నాటి పోరాటానికి నాయకత్వం వహించారు అన్నారు. గ్రామాలకు వెళ్లి నాటి పోరాటా స్ఫూర్తిని ప్రజల్లో రగిలించేందుకు వస్తున్నామని ప్రజలు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సీఎన్ శెట్టి, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, శివ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గుముఖం

**జిల్లాలో తగ్గిన డెంగ్యూ కేసులు**
**సత్ఫలితాలు ఇస్తున్న జ్వర సర్వేలు, అవగాహన కార్యక్రమాలు**
**ఆగస్టు నెల చివరి వరకు 151 కేసులు**
**డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నాగ నిర్మల**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13(జనం సాక్షి)**

సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా జిల్లాలో చేపట్టిన జ్వర సర్వే, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని జిల్లా వైద్యాధికారి (డిఎం అండ్ హెచ్ఓ) డాక్టర్ నాగ నిర్మల తెలిపారు. గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాదిలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గుముఖం పట్టిందన్నారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధుల వ్యాప్తి చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. గత ఏడాది జూలై వరకు డెంగ్యూ కేసులు 236 నమోదు కాగా ప్రస్తుత సంవత్సరంలో ఆగస్టు నెల చివరి వరకు 151 కేసులు మాత్రమే నమోదు అయ్యాయి అన్నారు. జిల్లాలో జూలై నెలలో 38 ,511 ఇండ్లలో జ్వర సర్వే జరుపగా ఆగస్టు నెలలో 25,539 ఇండ్లలో జులసర్వే జరిపినట్లు సెప్టెంబర్ 11 వరకు సెప్టెంబర్ నెలలో 11,134 ఇండ్లలో జ్వర సర్వే కార్యక్రమం పూర్తయినట్లు డిఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గగా జ్వరం, డయేరియా కేసులు మాత్రం కొద్దిగా ఎక్కువగా నమోదవుతున్నాయని ఇవి మానసిక, పర్యావరణ సంబంధిత సమస్యలకు సూచనగా డిఎం అండ్ హెచ్ఓ పేర్కొన్నారు. జిల్లాలో మలేరియా, జేఈ చికెన్ గున్యా కేసులు చాలా తక్కువగా ఉండడం హర్షించదగ్గ విషయం అన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి సీజనల్ వ్యాధుల, జ్వరము మరియు డయేరియా కేసులో నెలవారి మార్పులు గ్రాఫ్లను చూస్తే జూలై ఆగస్టు నెలలో డెంగ్యూ వ్యాధులు ఎక్కువగా ఉండగా జ్వరం కేసులు మొత్తం సంవత్సరంలో స్థిరంగా ఉన్నట్లు జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యం పశువుల పాకగా మారిన అంగన్వాడీ కేంద్రం

**లోపించిన పారిశుధ్యం.. దుర్వాసనతో చిన్నారుల అవస్థలు**





**న్యాల్ కల్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** పంచాయతీ రాజ్, శిశు సంరక్షణ శాఖాధికారుల నిర్లక్ష్య ం.. అంగన్వాడి బాల, బాలికలకు పెను శాపంగా మారింది. ఓ వైపు ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం అంగన్వాడి చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించి, ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మెరుగైన ఆరోగ్యం కోసం అవసరమైన చర్యలు చేపడుతూనే ఉంది. ఐతే ఆయా శాఖలకు చెందిన మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడంతో మండల కేంద్రమైన న్యాల్ కల్‌లోని అంగన్వాడీ కేంద్రం (1) ప్రాంగణం చుట్టు పారిశుధ్యం లోపించి, పశువుల పాకగా మారింది. పలుమార్లు అంగన్వాడీ నిర్వాహకులు, గ్రామ పంచాయతీ అధికారులు, స్థానికులు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది. గ్రామానికి చెందిన కొందరు వ్యాపారులు అధికార, విపక్ష పార్టీలను ఆసరా చేసుకుని గ్రామ కంఠం పరిధిలోని అంగన్వాడి కేంద్రం ఆవరణలో గేదెలు, ఆవులు, ఎద్దులు, పలు వాహనాలను దర్జాగా ప్రభుత్వ స్థలంలో ఇష్టా రీతిగా వినియోగించు కోవడంతో కాలనీవాసులు.. అధి కారులు, ప్రజా ప్రతినిధుల తీరుపై అసహనం వ్యక్త ం చేశారు. పశువుల పాకగా మారడంతో అంగ న్వాడి కేంద్రం, పోచమ్మ దేవాలయానికి వచ్చే భక్తు లు, సమీపంలోని గ్రామ పంచాయతీ కార్యాలయా నికి వివిధ అవసరాల కోసం వచ్చే స్థానిక ప్రజా నీకం లోపించిన పారిశుధ్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

**వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం**
**- ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్.**

గ్రామ పంచాయతీ పరిధి, అంగన్వాడి కేంద్రం ఆవరణలో పశువులు, వాహనాలను నిలపడం ఎంత మాత్రం సరికాదు. కురుస్తున్న వర్షాలు, పశువుల మల మూత్రాలతో అంగన్వాడి చుట్టూ దుర్వాసన వెలువడి ఆస్కారం ఉంది. పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకుంటాం.

## 15న మంత్రుల ఇండ్ల ముందు ధర్నా విజయవంతం చేయండి : సిఐటియు



**మక్తల్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

15న మంత్రుల ఇండ్ల ముందు ధర్నా విజయవంతం చేయండని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజునూర్ ఆంజనేయులు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సి ఆర్ గోవింద్ రాజ్ పిలుపునిచ్చారు. మక్తల్ పట్టణ కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపిఓ మక్తల్ ప్రాజెక్ట్ అధికారి సరోజినీ కి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్ మరియు హెల్పర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ నియోజకవర్గంలో పశుసంవర్ధక, క్రీడల, యువజన శాఖ మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఇంటి ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సి ఆర్ గోవింద్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలకే అప్పగించాలని, ఫేస్ రికగ్నైజ్ సిస్టం రద్దు చేయాలని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పేర్కొన్న హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 15న మంత్రుల ఇండ్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అంగన్వాడీల అపరిస్కృత సమస్యలు పరిష్కరించకుండా పనీ భారం పెంచుతూ అనేక కొత్త సమస్యలకు కారణమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ విధానానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఆందోళనకు రాష్ట్ర యూనియన్ పిలుపునిచ్చిందని తెలియజేశారు. సెప్టెంబర్ 25న చలో సెక్రటేరియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామలింగమ్మ, శోభారాణి, మంజుల, శ్రీలత, రాజేశ్వరి, చంద్రకళ, వెంకటమ్మ, రాధిక, నరసింగమ్మ, దురదన బేగం, వాయిదా బేగం, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 4334 కేసులు పరిష్కారం



– జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర

**సంగారెడ్డి, సెప్టెంబర్ 13( జనం సాక్షి)**
జాతీయ లోక్ అదాలత్ 4334 కేసులు పరిష్కారండం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర తెలిపారు. శనివారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ని ర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ కార్య క్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.భవాని చంద్ర హాజరైనారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికా వేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమపై ఉన్న కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహ భావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి కే. జయంతి ,జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి, నాల్గవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి లావణ్య, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి డివిఆర్ తేజో కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య, అదనపు సీనియర్ సివిల్ జడ్జి దీప్తి , ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్. అనిత, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె.ధన లక్ష్మి , ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి టి. దుర్గా రాణి, సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గవర్నమెంట్ లీడర్ ప్రభు ధాన్యం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, డిప్యూటీ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీస్ సత్తయ్య, కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు,పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూతుర్ని చంపిన కేసులో ఇద్దరు అరెస్టు




ఉన్నట్లు గుర్తించి పట్టు కోగ వారితో రెండేళ్ల కూతురు కనిపించక పోవడంతో విచారణ చేపట్టిన పోలీసులకు విస్తుపోయే విషయాలు బయటపడ్డాయని ఆయన వివరించారు. బంటు మమతా కు 8 ఏండ్ల క్రితం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామానికి చెందిన వడ్డేపల్లి భాస్కర్ తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు పాప, బాబు పెళ్ళి జరిగి ఇద్దరు పిల్లలు పుట్టిన తరువాత కూడా గ్రామానికి చెందిన ఫయాజ్ తో అనే వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తుందని భర్త కు తెలియడంతో పలుమార్లు కుటుంబ సభ్యలతో కలిసి మందలించారు. మారుతుందని చుసిన కుటుంబ సభ్యులకు తరచూ భార్య భర్త ల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి, ఆ నేపథ్యంలో పథకం ప్రకారం భర్త సరిగా తనతో మాట్లాడడంలేదనే సాకుతో భర్త భాస్కర్‌తో గొడవ పెట్టుకొని ఇద్దరు పిల్లలలో కొడుకును భర్త భాస్కర్ వద్దే వదిలి కూతురుని తీసుకోని తల్లి గారైన శబాష్ పల్లి గ్రామానికి వచ్చింది మమత ఫయాజ్ తో కలిసి తరచూ అక్రమాసంబంధం కొనసాగించేది కానీ తన అక్రమ సంబంధానికి రెండేళ్ల కూతురు అడ్డు వస్తుందని సభ్యసమాజం తలదించుకునేలా కర్కశంగా మారి కడుపునా పుట్టిన కన్న కూతురుని మూడు నెలల క్రితం రెండేళ్ల కూతురు మను శ్రీ(2) గొంతు నులిమి హత్య చేసి గ్రామ పొలిమేరలో పాతిపెట్టినట్లు పోలీసుల విచారణలు చెప్పినట్లు ఆయన వివరించారు. శుక్రవారం నాడు చిన్నారిని పూడ్చిపెట్టిన స్థలాన్ని పోలీసులకు చూపెట్టిన నిందితులు అక్కడ నీరు చేరడంతో జేసీబీ సహాయంతో శవాన్ని వెలికి తీసి నట్లు ఆయన వివరించారు. అక్రమ సంబంధాలతో మానవత్వం మంట కలిసిపోతుంది కడుపున పుట్టిన పిల్లలను కన్నవారే చంపుతున్నారు సమాజంలో ఇటువంటి వారిని కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఇద్దరు నిందితులు మమతా (23) ఫయాజ్ (30) 19 కేసుల్లో నిందితుడు అని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. విలేకరుల సమావేశంలో సిఐ రంగ కృష్ణ పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజల అవస్థలు

**బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో స్థానిక సంస్థలు కుప్ప అయ్యాయని ప్రజలు గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో అవస్థలు పడుతున్నారని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం తో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించని కారణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రాకుండా వృదా అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపో తామన్న భయంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వాయిదా వెస్తువ్వస్తున్నారని అన్నారు. పంచాయితీ పాలక వర్గం పాలన ముగిసి రెండేళ్ల కాలం గడిచినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలు నిర్వహి ంచడం లేదన్నారు. పంచాయితీ ఎన్నికలు నిర్వహించని కారణ ంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వందల కోట్ల నిధులు గండి పడిందని విమర్శించారు. దాంతో గ్రామాల్లో పంచా యితీలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటు న్నాయనీ అన్నారు. సమస్యలు తీరక ప్రజలు సతమతం అవుతు న్నారనీ అన్నారు. కానీ కాంగ్రె స్ పార్టీ అధికార దాహంతో ఎన్నికలు నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు. ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు ఏ ప్పుడు నిర్వహించిన తగిన బుద్ధి చెప్పాలని ప్రజల ను కోరారు.

# లోక్ అదాలత్‌లో 5581 కేసుల పరిష్కారం

- జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో 5581 కేసులు పరిశ్కారం అయ్యాయి. జాతీయ న్యాయ సేవాధికార సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ చైర్మన్ జిల్లా జడ్జి బోయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నారాయపేట జిల్లా ప్రాంగణంలో 4 బెంచులను ఏర్పాటు చేసి లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ , జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.అవినాష్ హాజరై కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ లో అన్ని కోర్టు పరిధిలో 5581కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరిం చారు. జిల్లాలో 14 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల కోస్గి, నారాయణ పే టపరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారా నికి కృషి చేశారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ 22,17,956 ఆదాయం ప్రభుత్వానికి సమ కూరిందని ప్రధాన న్యాయమూర్తి తెలపారూ. ఈ కార్యక్ర మంలో కే. కురుమన్న గౌడ్ , కే. సత్యనగరాయణ గౌడ్ , వినోద్ కుమార్ , వ్.సురేంద్ర చారి న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కిరణ్‌కు ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13:**
భారతీయ జనతా పార్టీఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్ ను శనివారం నారాయణపేట జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు హైద్రాబాద్ లో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. విజయ్ కుమార్, అధ్యక్షులు కృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులను శాలువాతో పూలమాలతో సన్మానం చేశారు. సీనియర్ నాయకులు ఈ. ఆశప్ప బాబు జిల్లవాయ కులు లక్ష్మ ణ్ భీమ్రాజ్ సురేష్ గజేంద్ర ఆంజనేయులు నరసింహ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ ఆధ్వ ర్యంలో బిజెపి ఎస్సీ ల్లో ముందుకు దూసుకుపోయి బిజెపి మరింత పటిష్టం అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

# సిఎం సోదరుడు తిరుపతి రెడ్డికి ఘన స్వాగతం పలికి కిన బండి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ సివియర్ భవన్ కు శనివారం వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణు గోపాల్ ఆధ్వర్యంలో శివన్న సైన్యం సభ్యులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. వ్యక్తిగతపనిపై కుటుంబ సమేతంగా వారి కూతురు పెళ్లి సందడి లో భాగంగా పట్టు చీరలకు పట్టుకొమ్మ యిన నారాయణపేట చీరల కొనుగోలు నిమిత్తం వచ్చారు. తిరుపతిరెడ్డి నేరుగా సివిఆర్ భవన్ కు రావడంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా యువజన ఉపాధ్యక్షులు కురువ మనోజ్ బండి ఆనంద్ మసి పవన్ గడ్డం వినోద్ జాజాపూర్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





# యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్న

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 13(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర రైతులు ఉదయం నుంచి పడికాపులు కాయగా 20 మందికి మాత్రమే యూరియా ఇచ్చి లేదని చెప్పిన వైనం మళ్ళీ సోమవారం మాత్రమే యూరియా బ్యాగులు ఇస్తామని చెప్పి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బందు చేసుకొని వెళ్లిపోయారు. అనంతరం రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించి అధికారులను, ఎమ్మెల్యేను, ప్రజాప్రతినిధులను మాకు యూరియా ఇప్పించండి మహాప్రబో అని ప్రాధేయపడ్డారు.

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే ఇప్పటికైనా రైతుల గురించి పట్టించుకోని వారికి యూరియా ఇప్పించాలని కోరుకున్నారు. వ్యవసాయ అధికారి రైతులు



టోకెన్లు తీసుకున్న వారు మరుసటి రోజున యూరియా బ్యాగులు తీసుకోవాలని చెప్పారు. రైతులకు అందరికి వారం రోజులలోగా ఏరియా సరిపడా అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా రైతులు ఈ నల 8వ తారీఖున ఇచ్చిన టోకెన్ల ప్రకారం యూరియా బ్యాగులు ఇవ్వట్లేదని ఏవో దగ్గర వాగ్వాదానికి దిగారు. సీఐ అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది అక్కడి చేరుకొని రైతుల, వ్యవసాయ అధికారి మధ్యల వాగ్వివాదం



చోటు చేసుకోకుండా నచ్చజెప్పి పంపించేశారు. రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. రైతులు శ్రీపురం, నల్లవెల్లి, హౌరాసుపల్లి, కొమ్మెర, ఎండబెట్ల, బొందలపల్లి, తదితర గ్రామాల నరేందర్ రెడ్డి, మాసిరెడ్డి, అంజిరెడ్డి, చిన్న మాసయ్య, మల్లయ్య, అలివేలమ్మ నరేష్, బాలకృష్ణ, రాముడు, కురుమయ్య పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు

**మల్దకల్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ మాజీ మంత్రి వర్కింగ్ ప్రెసిడెంట్ పెబ్బేరు మండల, శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. శనివారం సాయంత్రం గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు రోడ్డు మార్గాన వెళుతున్న కేటీఆర్ కు పెబ్బేరు బైపాస్ సమీపంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల గులాబీ శ్రేణులు కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. కేటీఆర్ సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు. తొందరలోనే వనపర్తికి వస్తానని కేటీఆర్ గులాబీ శ్రేణులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తో పాటు పెబ్బేరు పట్టణ మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఫిరాయింపు ఎమ్మెల్యేలతో దమ్ముంటే రాజీనామా చేయించాలి



కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లాడు? పేదల కోసం అయితే ఆడబిడ్డలకు నెలకు రెండున్నర వేలు ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఎక్కడుంది? రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ మాయమైంది? ఆడబిడ్డలకు స్కూటీ ఎక్కడ ఇచ్చారు? 20 లక్షల దళితబంధు ఎక్కడ? బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హామీ ఏమైంది?" ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీలోకి ఎందుకు పార్టీ మారాడని ప్రశ్నల వర్షం కురిపించారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి.గద్వాల మునిసి పాలిటీపై గులాబీ జెండా ఎగరాలి.ఈ బహిరంగ సభలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

### గద్వాలలో ఉప ఎన్నికలు గ్యారెంటీ

గద్వాల నియోజకవర్గంలో ఉప ఎన్నికలు కచ్చితంగా వస్తాయని పార్టీ మారిన ఎమ్మెల్యేల పై వేటు తప్పదని వచ్చే ఎన్నికలలో గద్వాలలో గులాబీ జెండా ఎగరవేయాలని కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. శనివారము గద్వాల తేరుమైదానంలో ఏర్పాటుచేసిన గద్వాల గర్జన సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన పదిమంది ఎమ్మెల్యేల ఉప ఎన్నికలు ఆరు లేదా తొమ్మిది నెలలలో వస్తాయని వారికి గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. లింగాలు రెండే ఉంటాయని కానీ గద్వాల ఎమ్మెల్యే ఏ లింగమో ఎవరికి అర్థం కాదని, అభివృద్ధి పేరుతో రేవంత్ రెడ్డి సంకలో కూర్చున్న కృష్ణమోహన్ రెడ్డి ఏ కోవకు చెందినవాడు ఈ సందర్భంగా ప్రజలకు అర్థమవుతుందని, అభివృద్ధి పేరిట కాంగ్రెస్ లో చేరిన కృష్ణమోహన్ రెడ్డి ఏమి అభివృద్ధి చేశారో బహిరంగంగా చెప్పాలని ఆయనపై కేటీఆర్ విరుచుకోబడ్డాడు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు తెస్తామన్న రేవంత్ రెడ్డి ఎటు వెళ్లిపోయాడు తెలియని పరిస్థితి ఏర్పడిందని, మహిళలకు నెలకు 2,500 రూపాయలు ఇస్తామని, పెన్షన్ 4,000 ఇస్తామని, షాది ముబారక్ లక్ష తో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని, రాష్ట్రంలో కోటి 67 లక్షల మందిని మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం లో చేరి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏమే అభివృద్ధి చేస్తాడని ఈ సందర్భంగా ఆయన అన్నారు. గతంలో మా ప్రభుత్వము గద్వాల జిల్లాగా ప్రకటించి, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజీలతో పాటు, 1,275 డబల్ బెడ్ రూమ్ లను ఇస్తే ఇటీవల ముగ్గురు మంత్రులు వచ్చి మేము ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ లకు మూడు రంగులు వేసి ఇందిరమ్మ ఇల్లు అని చెప్పి ప్రజలను మోసం చేస్తారే తప్ప, ప్రజలకు వారు చేసింది ఏమీ లేదని అలాంటి పార్టీలో కృష్ణమోహన్ రెడ్డి చేరడం, బలవంతమైన సర్పం చలిచీమల చేత చిక్కి చస్తాదని గద్వాల్ లో కూడా ఉప ఎన్నికలు వచ్చి ఖచ్చితంగా వస్తాయని గులాబీ జెండా ఎగరేస్తామని, గద్వాల మున్సిపాలిటీ లో 37 వార్డులు ఉన్నాయని, కచ్చితంగా 30 వార్డులు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అత్యధికంగా సర్పంచులు, ఎంపీటీసీలు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ బిఎస్ కేశవ్ ఆధ్వర్యంలో 19 మంది మాజీ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల 30 మంది మాజీ సర్పంచులు, 30 మంది మాజీ ఎంపీటీసీలు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కేటీఆర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, విజయుడు,చల్ల వెంకట్రాంరెడ్డి,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాజేందర్ రెడ్డి,ఆల వెంకట్రాంరెడ్డి, నాగర్ దొడ్డి వెంకట్రాములు, రజని సాయి చంద్, కురువ విజయకుమార్,డాక్టర్ ఆంజనేయులు గౌడ్, బాసు హనుమంతు నాయుడు, బాసు శ్యామల, బిఎస్ కేశవ్, పద్మా వెంకటేశ్వర రెడ్డి, అతికుర్ రహమాన్ పాల్గొన్నారు.